పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# జావిలిన్ డే మీట్లో బంగారు పతకం సాధించిన ఏఎంజీ విద్యార్థి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 07:**




చిలకలూరిపేట :జాతీయ జావిలిన్ డే సందర్భంగా గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం లో అతల్టిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు వారు నిర్వహించిన జావలిన్ డే పోటీలలో ఏఎంజీ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న హరి వెంకట అఖిల్ 16 సంవత్సరాల విభాగంలో పాల్గొని 37 మీటర్ల దూరం విసిరి ఉమ్మడి గుంటూరు జిల్లాలో బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. ఈ క్రీడాకారున్ని అతల్టిక్స్ అసోసియేషన్ కార్యదర్శి జి శివప్రసాద్ గారు బంగారు పతకాన్ని అందించడం జరిగినది. బంగారు పతకం సాధించిన హరి వెంకట అఖిల్ ను ఏ ఎం జి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి హై స్కూల్ హెచ్ఎం కే కృపాదానం వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేషు మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు అభినందించడం జరిగినది.

# డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టాలని

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు





**పెన్‌పవర్ బ్యూరో బాపట్ల 7**

డెంగ్యూ కేసులు నమోదైన చెరుకుపల్లి, నిజాంపట్నం, నగరం మండలాలలోని ముత్తుపల్లి, నగరం, గొళ్ళపల్లి, ఈదుపల్లి ప్రాంతాలలో విస్తృతంగా కలెక్టర్ గురువారం పర్యటించారు. ఆ గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, ఫీవర్ సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. వైద్య శిబిరాల నిర్వహణ, సేవలపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్వయంగా తీసుకున్నారు. జ్వరాలతో బాధపడుతున్న ప్రజలను పరామర్శించారు. ఆ గ్రామంలోని ప్రజల ఇళ్లలోకి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మరుగునీరు, వర్షం నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచనలు చేశారు. వారి ఇంట్లో మురుగు నీరు బయటకు వెళ్లే మార్గాలను పరిశీలించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్యం అందిస్తున్న తీరును స్వయంగా తెలుసుకున్నారు. ముత్తుపల్లి ఎస్సీ కాలనీలో ఎం ఎమేల్యమ్మ జ్వరంతో బాధపడుతుండగా ఆమెకు అందిన వైద్యంపై ఆరా తీశారు. జ్వరంతో ఉన్న ఎం సునీతకు ప్లేట్లెట్లు 1.50 లక్షల నుంచి 96 వేలకు తగ్గిపోవడంతో తక్షణమే వైద్యశాలకు తరలించాలని వైద్యాధికారులను ఆదేశించారు. మాణిక్యమ్మ ఇంటి ఆవరణలో మరుగునీరు ఉండడంపై నిలదీశారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మీరంతా పరిశుభ్రంగా ఉంటూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని వారికి సూచించారు. డెంగ్యూ కేసులు నమోదైన చోట యుద్ధ ప్రాతిపదికన వైద్య సేవలు అందిస్తూనే, మరోవైపు ర్యాపిడ్ కిట్లతో పరీక్షలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముత్తుపల్లి గ్రామం ప్రధాన రహదారి వద్ద అధికంగా చెత్త నిల్వ ఉండడం, దుర్గంధం వెదజల్లుతున్నప్పటికీ తొలగించకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత గ్రామ కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం నగరంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈదుపల్లి, తాడివారి పల్లిపాలెం, ముత్తుపల్లి గ్రామాలలో సాధారణ జ్వరంతో బాధపడుతూ వైద్యశాలలో 40 మంది వైద్యం పొందుతున్నట్లు తెలుసుకున్నారు. ఒక్కొక్కరి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని, వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా యంత్రాంగమంతా మీ కొరకే పని చేస్తుందని, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. తక్షణమే కోలుకొని ఆరోగ్యంతో ఇంటికి వెళ్తారన్నారు. డెంగ్యూ అనుమానిత కేసులతో వైద్యం పొందుతున్న వారిని సైతం కలిసి ధైర్య పరిచారు. జ్వరంతో బాధపడుతున్న రోగులందరికీ మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. రోగులను పరామర్శించిన తదుపరి వైద్య అధికారులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 170 ర్యాపిడ్ టెస్టులు చేశామని, ఎనిమిది మందికి డెంగ్యూ ఉన్నట్లు నిర్ధారించామన్నారు. వారందరికీ మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఒక కేసు నమోదైన ప్రాంతము నుండి అర కిలోమీటర్ వరకు పూర్తిస్థాయిలో దోమల ఉత్పత్తి అరికట్టడం, లార్వా నిర్మూలన, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. తాగునీరు కలుషితం లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆ ప్రాంతాలలో తక్షణమే వైద్య సేవలు, జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. వైద్య సహాయక చర్యలపై ఆరా తీశారు. రోగుల పట్ల ఆప్యాయంగా, శ్రద్ధ వహించాలన్నారు. జ్వరాలు తగ్గేవరకు ఇలాంటి క్లిష్టమైన పరిస్థితిగా భావించి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది రాత్రి, పగళ్ళు కష్టపడి పనిచేయాలన్నారు. మీ శక్తి సామర్థ్యాలు చూపించే సమయములో నిర్లిప్తంగా ఉండరాదన్నారు. అపోహలన్నీ తొలిగేలా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీ పైనే ఉందన్నారు. వైద్యశాలలో 30 పడకలే ఉండగా 40 మందికి పైగా రోగులు వైద్యం పొందుతున్నారని డాక్టర్లు చెప్పడంతో తక్షణమే బెడ్లను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. జ్వరాలు ప్రభలకుండా దోమల నియంత్రణకు యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# నేతన్నల పెన్నిధి చంద్రన్న

**టీడీపీ పాలన నేతన్నలకు స్వర్ణయుగం : ప్రత్తిపాటి**

**నేతన్నలు తన ప్రాణసమానులన్న వ్యాఖ్యలకు లోకేశ్ కట్టుబడ్డారు : ప్రత్తిపాటి**

**నేతన్నల ప్రతిభను మెరుగుపరిచేలా చంద్రబాబు పలుసంస్కరణలు ప్రవేశపెట్టారు**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 07:**



మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నేతపనితో ప్రజల మనసులు గెలుస్తూ, కష్టాన్ని నమ్ముకొని బతికే నేత కార్మికుల సంతోషమే ధ్యేయంగా కూటమిప్రభుత్వం పనిచేస్తోంది. నేత పనివార్ల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా టీడీపీ అనేక పథకాలు ప్రకటించింది. స్వర్గీయ ఎన్టీఆర్ పేదలకు జనతా వస్త్రాల పంపిణీ చేపట్టి..నేత కార్మికులకు చేతినిండా పని కల్పించారు. చంద్రబాబు పాలన నేతన్నలకు స్వర్ణయుగమనే చెప్పాలి. నేతన్నల పెన్నిధిగా నిలిచిన చంద్రబాబు.. వారిలోని ప్రతిభాపాటవాలను ప్రోత్సహించేదిశగా గతంలోనూ.. ఇప్పుడు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నేతన్నల జీవనోపాధి మెరుగుపరిచే దిశగా పలు సంస్కరణలు అమలు చేశారు. పనిభారంతో అనారోగ్యం పాలయ్యే నేత పనివార్లకు పింఛన్ అందిస్తున్నారు. కేవలం ఒక్క నేత కార్మికుల కోసమే చంద్రబాబు హాయాంలో 26 పథకాల వరకు అమలు చేయడం జరిగింది. వాటికి కొనసాగింపుగా 11 జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతన్నల సంక్షేమం కోసం రూ.5కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. మగ్గాల నిర్వహణకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వినియోగానికి వెసులుబాటు కల్పించారు. చేనేత వస్త్రాలపై కేంద్రప్రభుత్వం విధించేజీఎస్టీని రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని నేతకార్మికులపై ఆ భారం పడనివ్వమని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయరంగం తర్వాత అధికమందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగం సమస్యల పరిష్కారానికి, కార్మికుల సంక్షేమానికి తమప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్న ముఖ్యమంత్రి ప్రకటన నిజంగా అభినందనీయం.. సదా హర్షణీయం.

**నేతన్నలు తనకు ప్రాణసమానులన్న వ్యాఖ్యలకు లోకేశ్ కట్టుబడ్డారు**

రాష్ట్ర చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు లభించడంతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో పలు ప్రశంసలు దక్కాయి. అందుకు కారణం నేతన్నల నైపుణ్యం.. సరికొత్త ఆలోచనలతో కూడిన కళంకారీ పనితనం. రాష్ట్రంలో లక్షల కుటుంబాలు నేత పనిపై ఆధారపడి బతుకుతున్నాయి. మంగళగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, తన ప్రాంతంలోని నేతన్నల అభ్యున్నతికి అన్నివేళలా అండగా నిలుస్తున్నారు నేతన్నలు తనకు ప్రాణసమానులన్న వ్యాఖ్యలకు కట్టుబడి అన్నివేళలా వారి సంక్షేమం...సంతోషం కోసం పనిచేస్తున్నారు. కరోనా సమయంలో ఉపాధిలేక బతుకుదెరువు కష్టమైన నేత కుటుంబాలకు నిత్యావసరాలు అందించారు. మంగళగిరి నేత కార్మికుల పనితీరుకు మచ్చుకైన వస్త్రాలను స్వయంగా ప్రధాని మోదీకి అందించిన లోకేశ్.. తన నియోజకవర్గం పరిధిలోని నేతన్నల సంక్షేమానికి అండగా నిలవాలని ప్రధానిని కోరారు. ప్రజాప్రతినిధులు విధిగా నేతవస్త్రాలు ధరించాలని చెప్పడం ద్వారా నేత పనికి మంచి గుర్తింపు లభించేలా చేశారు. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# మెరుగైన పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిక్షణకు కృషి

## మురుగునీరు నిలబడకుండా కాల్వల్లో పూడికలు తీత

## ప్రజారోగ్య పరిరక్షణకు దోమల మందు పిచికారి -అధికారుల స్పందనపై ప్రజల హర్షం









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 07:**

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కాదు.. సమస్యను ముందుగానే గుర్తించి ఆ సమస్యను పరిష్కరించటం విజ్ఞులైన అధికారుల పని. ఇప్పుడు ఈ దిశగానే మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు నేతృత్వంలో అధికారులు స్పందిస్తున్నారు. చిలకలూరిపేట పట్టణంలో గతంలో చిరుజల్లులకే పట్టణం జలమయమయ్యేదు. కాల్వల్లో మురుగు నీరు పారక రోజుల తరబడి లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిలబడి అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలి అసలే అంతంత మాత్రంగా ఉండే ప్రజారోగ్యం మరింతగా క్షీణించేది.మా సమస్యలు పరిష్కరించటం బాబు అని ప్రజలు అధికారుల చుట్టూ తిరిగినా చెద్దాం.. చూద్దాం అంటూ దాటవేయడం పరిపాటిగా మారేది. ఇదంతా గతం.

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రత్యేక చొరవతో**

ఇందుకు భిన్నంగా ప్రస్తుతం రాబోయే సమస్యను ముందుగానే గుర్తించి శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవతో పెద్ద కాల్వపై ఉన్న అక్రమణలను తొలగించి, కాల్వల్లో సంవత్సరాలుగా పేరుకు పోయిన సిల్ట్‌ను తొలగించారు. వర్షాకాలానికి ముందే తరచు ముంపుకు గురి అవుతున్న ప్రాంతాలను గుర్తించి, సమస్యల పరిష్కరానికి మార్గాలు అన్వేషించారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ప్రధాన కాల్వలు శిధిల అవస్థకు చేరుకోవడం, పూడికలు ఏర్పడటంలో మురుగునీరు పారక లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాలనీలు నీట మునిగేవి. ఉదాహరణకు ప్రముఖ స్వచ్చంధ ఏఎంజీలో సైతం వర్షపు నీరు వచ్చి చేరటం సమస్య తీవ్రతకు అద్దం పెట్టింది. ఇటువంటి తరుణంలో ఈ కాల్వల్లో పూడికలు తీయించటం, శిధిలాలు తొలగించి , మురుగునీరు పారేలా చేయడంతో కొంతవరకు సమస్య పరిష్కారం అయ్యింది. పురుషోత్తమపట్నంలో ఇదే సమస్య తీవ్రంగా ఉండేది. అనేక కాల్వల్లో పూడికలు తీసే పరిస్తితి లేకుండా ఉండేది. రోడ్డు నుంచి ఓగేరువాగుకు వెళ్లే ప్రధాన కాల్వల్లో పూడికలు తీసి కొన్ని సంవత్సరాలు అవుతున్న తరుణంలో జేసీబీ ద్వారా అడ్డుగా ఉన్న పెద్ద బండరాళ్లు తొలగించి పూడికలు తీయించారు. ఆక్రమణలు తొలగించారు. దీంతో ముంపు సమస్య తప్పింది.

**ప్రజారోగ్య పరిరక్షణకు కృషి**

వర్షాలు కురిసినప్పుడు, వాతావరణ మార్పు కారణంగా వ్యాధులు విజృబించటం, దోమలు వ్యాప్తి చెందటం పరిపాటి. మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు, ఆ ప్రాంతాల్లో దోముల వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేస్తున్నారు. చేసే పని తూతూ మంత్రంలా కాకుండా పూర్తిస్థాయిలో కొనసాగేలా పారిశుధ్య అధికారులు, మేస్తులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిక్షణకు కృషి చేస్తున్న అధికారుల తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కొద్ది రోజుల్లోనే బర్లీ రైతుల ఖాతాల్లో నగదు జమ

## 8వేల మంది రైతుల.. పది మిలియన్ల పొగాకు కొనుగోలు చేశాం -18 వేల మంది రైతులకు షెడ్యూల్ ఇచ్చాం చివరాకు వరకు కొనుగోలు చేస్తాం -బాపట్ల పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 7**

మార్క్ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో కొద్దిరోజుల్లో నగదు జమ చేస్తామని, చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం బాపట్ల లో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ , బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తో కలసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బర్లీ రైతులకు సమస్య వచ్చిన వెంటనే ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటివరకు 8,000 మంది రైతుల నుంచి పది మిలియన్ల (కోటి కేజీల)పొగాకు కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. బాపట్ల జిల్లాలో 30 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని రెండు నెలలుగా బర్లీ పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో 423 మంది రైతుల నుంచి.89 మిలియన్ల పొగాకు, బాపట్ల జిల్లాలో 4293 మంది రైతుల నుంచి 6.7 మిలియన్ల, పల్నాడు జిల్లాలో 1032 మంది నుంచి 1.1 మిలియన్ల పొగాకు కొనుగోలు చేశామని ఎమ్మెల్యే వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ఇంకా 30 మిలియన్లు ఉండే అవకాశం ఉందని చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు. ప్రతిరోజు ప్రతి కేంద్రంలో 500 కింటాలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఎంతో ఉదార స్వభావంతో రైతుల కష్టాలకు చెల్లించి ముఖ్యమంత్రి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మార్కెట్లో పొగాకు కొనుగోలు చేసే పరిస్థితి లేని సమయంలో ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలుకు నిర్ణయం తీసుకుందన్నారు. రైతులందరూ నలుపు పచ్చి కుళ్ళిపోయిన తుగాకును తొలగించి గ్రేడింగ్ వారీగా తీసుకొస్తే 90% ఒరిజినల్ పొగాకు మంచి రేటు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులందరూ సున్నిత అంశాన్ని గమనించి 90% ఒరిజినల్ పొగాకును గ్రేడింగ్లో ధర పడిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల కోసం ప్రభుత్వం చేసే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలి విడతలో చిన్న సన్నకారు రైతులకు ప్రాధాన్యతమిచ్చామని, తర్వాత 40 కింటాలు కొనేలా వీలైనంతవరకు ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

## మంత్రి రవికుమార్ సమక్షంలో జర్నలిస్ట్ నాగూర్ వలి జన్మదిన వేడుకలు



**పెన్ పవర్ ఆగస్టు 7 సంతమాగులూరు :**

సంతమాగులూరు మండలం ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్(అమ్మ ప్రెస్ క్లబ్) ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రభ విలేకరి షేక్.నాగూర్ వలి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పుట్టావారిపాలెం గ్రామం సమీపంలో ఉన్న అతిథి గృహంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులు మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా నాగూర్ వలికి మంత్రితో పాటు అక్కడే ఉన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సహచర మీడియా మిత్రులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కొందరు సామాజిక మాధ్యమాల ద్వారా కూడా నాగూర్ వలికి అభినందనలు తెలిపారు. ఆయన భావి జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మీడియా గౌరవాధ్యక్షులు గుర్రాల రామ్మోహన్, గౌరవ సలహాదారునిగా మారుతీ సుబ్బారావు, అధ్యక్షుడు అంగలకుదిటి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పి.అశోక్, కోశాధికారి యస్. ఆంజనేయులు, సభ్యులు షేక్.ఖాదర్ మస్తాన్, వినోద్, జి.అనిల్ కుమార్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల డివిజన్ తహశీల్దార్లతో ఆర్డీఓ గ్లోరియా సమావేశం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 7**

బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో రెవిన్యూ సమస్యలు పరిష్కరించడంతో పాటు, స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని, ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా తహసీల్దార్లు పనిచేసి రెవిన్యూ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని తహసీల్దార్లు ను ఆదేశించిన బాపట్ల ఆర్డీఓ గ్లోరియా.

## చేనేత ఉత్పత్తులను పరిశీలించి ఆకర్షితులైన విజయవాడ మేరీస్ స్టెల్లా కాలేజ్ స్టూడెంట్స్,ఉపాధ్యాయ బృందం.





**వేటపాలెం , పెన్ పవర్ , ఆగస్టు 07**

అంతర్జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చేనేత వ్యవస్థ గురించి తెలుసుకొనుటకు విజయవాడ మేరీస్ స్టెల్లా కాలేజ్ హిస్టరీ అండ్ టూరిజం స్టూడెంట్స్, ఉపాధ్యాయ బృందం డాక్టర్. జసింత కుదరస్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డాక్టర్. బ్యుల, లేచిరేటర్స్. ఎన్. శైలజ, వి. అంజని సింహ తో పాటు సుమారు 50 మంది స్టూడెంట్స్ వేటపాలెం మండలం ఆమోదగిరిపట్నం లోని పవనపుత్ర హ్యాండ్లూమ్స్(వెంగళ భరత్ బాబు) షాప్ కు రావడం జరిగినది. చేనేత వ్యవస్థలోని యారన్, డయింగ్, ఆసు యంత్రాలు, పొడుగు నుంచి పాగడి తయారు చేయుట ,అచ్చు అతుకుట, అల్లుకట్టుట , మొదలగు అన్ని ఉపవృత్తులతో పాటు మగ్గం నేయుట గురించి తెలుసుకొని చీర తయారీలో ఉన్న కష్టాలను విధానాలను తెలుసుకొనుట జరిగినది రాబోవు తరం కూడా పవర్లూమ్ కాకుండా హ్యాండ్లూమ్ వైపు ఆకర్షితులవ్వడం హ్యాండ్లూమ్ గురించి తెలుసుకోవాలి అనుకొనటం మనం గర్వించదగిన విషయం వచ్చినటువంటి స్టూడెంట్స్ అడిగిన అన్ని విధానాల గురించి క్షుణంగా తెలియజేస్తూ అదే విధంగా మన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య చొరవతో చేనేతకు కుప్పడం చీరకు జాతీయ గుర్తింపు రావడం చీరాల నేతన్నలకు కొత్త ఉత్సాహాన్ని నింపిందని తద్వారా చేనేతకు మంచి ఆదరణ గుర్తింపు లభిస్తున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వెంగళ భరత్ బాబు,మాచర్ల సాంబశివరావు, పెరిసెట్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ గ్రీన్ గుంటూరుపై ప్రత్యేక సమావేశం -కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 07**

గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా ప్రతి ఇంటిలో, అపార్ట్మెంట్లలో హోమ్ కంపోస్ట్, క్లస్టర్ కంపోస్ట్ తయారీ ప్రోత్సహిస్తామని, అందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో అపార్ట్మెంట్ అసోసియేషన్ల ప్రతినిధులతో మిషన్ గ్రీన్ గుంటూరుపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ హిత గుంటూరే లక్ష్యంగా గుంటూరు నగరపాలక సంస్థ మిషన్ గ్రీన్ గుంటూరు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈ సీజన్ లో దశలవారీగా 5 లక్షల మొక్కలను నాటడం ద్వారా పచ్చదనం పెంపు, పారిశుధ్య పనులలో మెరుగుదల, వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేదం, నగరంలోకి వచ్చే ప్రధాన మార్గాలు, జంక్షన్లు, ఐలాండ్స్, పార్క్ లు, డివైడర్లపై పచ్చదనం పెంపు వంటి చర్యలు పగడ్బందీగా తీసుకొబోతున్నామని తెలిపారు. గత ఏడాది కాలంలో పారిశుధ్య మెరుగుదలకు తీసుకున్న చర్యలు, ప్రజలు సహకరించినందు వలన గుంటూరు నగరపాలక సంస్థ జాతీయ స్థాయిలో స్వచ్ఛ సూపర్ లీగ్ నగరాల సరసన నిలిచిందన్నారు. అపార్ట్మెంట్లలో ప్రధానంగా హోం, క్లస్టర్ కంపోస్ట్ తయారీ, మొక్కల పెంపకం చేయడానికి ముందుకు రావాలని, అందుకు ఐటిసి సహకారంతో తగిన అవగాహన కల్గిస్తామని తెలిపారు. కంపోస్ట్ తయారీ చేసే వారి ఆస్తి పన్నులో రాయితీని అందించడానికి ప్రభుత్వంలో ప్రతిపాదన ఉందని, గుంటూరు నగరంలో కంపోస్ట్ తయారీ చేసే విధానంను అపార్ట్మెంట్లు, ఇళ్ల వారీగా థర్డ్ పార్టీల ద్వారా ఆడిట్ చేసి, బాగా చేసే వారికి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. త్వరలో కంపోస్ట్ తయారీపై వర్క్ షాప్ నిర్వహిస్తామని, వార్డ్ సచివాలయాల వారీగా ప్రజలకు అవగాహన కల్గించి, తద్వారా క్లీన్, గ్రీన్ గుంటూరు సాధనకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఐటిసి ఫినిష్ మేనేజర్ నారాయణ, పర్యావరణ విద్య నోడల్ అధికారి తిరుపతిరెడ్డి, జిఎంసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అనిల్ కుమార్, అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రతినిధు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సీజనల్ వ్యాధులపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ జె. వెంకట మురళి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 7**

సీజనల్ వ్యాధుల నియంత్రణ బాధ్యత అధికారులదేనని స్పష్టం. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో లార్వా నిర్మూలన చర్యలు చేపట్టాలి ప్రతి గ్రామంలో ప్రతి రోజూ డోర్ టు డోర్ ఫీవర్ సర్వే నిర్వహించాలి. డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేసి దోమల ఉత్పత్తిని అడ్డుకోవాలి. అన్ని వాటర్ ట్యాంకర్లను శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలి. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు లీకేజీలున్న వాటర్ పైప్‌లైన్లు గుర్తించి కొత్త పైపులు ఏర్పాటు చేయాలి చెత్త డంపింగ్ యార్డ్ లలో మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి గ్రామంలో ఫాగింగ్ తప్పనిసరిగా నిర్వహించాలి. దోమల లార్వా నిర్మూలనకు వాటర్ ట్యాంకుల్లో గంబుషియా చేపలతో లార్వా నిర్మూలన చేపట్టాలి.. బాపట్ల, వేటపాలెం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలి ఫీవర్ సర్వే తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఆపకూడదు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవు ఇప్పటికే గ్రామస్థాయిలో సస్పెన్షన్లు జరిగాయి. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే మండల, డివిజన్, జిల్లా స్థాయిలో చర్యలు తప్పవు బాపట్ల జిల్లా కలెక్టర్ హెచ్చరిక.

## కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు చేయూతనిస్తున్న తులసి సీడ్స్



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.07**

అరండల్ పేట లోని యోగి భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు ,మనుమడు ఆదిత్య చంద్ర కలసి డెబ్బైవేల రూపాయల విలువ గల (?70,000/-)కిక్ బాక్సింగ్ కిట్స్(కిక్ బాక్సింగ్ క్రీడా పరికరాలు) అందజేశారు. ఆగస్ట్ 10 వ తేదీన విశాఖపట్నంలో జరగబోయే ఆంధ్ర రాష్ట్ర కిక్ బాక్సింగ్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు ఈ క్రీడా పరికరాలు బాగా ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కిక్ బాక్సింగ్ కొరకు బాగా కష్టపడి, ఉన్నతమైన శిక్షణ తీసుకుని అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని కోరారు. తనకు కూడా టెన్నిస్,కబడ్డీ, కోకో ఆటలలో ప్రావీణ్యం ఉన్నదని తెలియజేశారు. అనంతరం ఏషియన్ కిక్ బాక్సింగ్ స్పోర్ట్స్ క్లబ్ - గుంటూరు కోచ్, అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ రిఫరీ చెన్న పవన్ కుమార్ గారికి కిట్స్ మొత్తాన్ని హ్యాండ్ ఓవర్ చేశారు. ఈ కిట్స్ అందుకున్న వీరందరూ ప్రతిరోజూ కూలి పని చేసుకునే పేదవారని,అందువలననే తులసి సీడ్స్ ఈ ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కిట్స్ అందుకున్న క్రీడాకారులు సంతోషించి,భవిష్యత్ లో గుంటూరు జిల్లాకే కాకుండా దేశానికి కూడా మంచి పేరు ప్రతిష్టలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి రమేష్,ఏషియన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ యాసం కోటి నాగబాబు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శంకర్ విలాస్ ఫ్లైఓవర్ కూల్చివేత నేపథ్యంలో గుంటూరు నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు- ఎస్పీ సతీష్ కుమార్



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.07**

గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కూల్చివేత పనులు ప్రారంభం కావడంతో, ట్రాఫిక్ రద్దీ నివారణ కోసం గుంటూరు ట్రాఫిక్ పోలీసులు తాత్కాలికంగా కొన్ని మార్గాలు మళ్లింపు (డైవర్షన్) చేపట్టారు. ఈ డైవర్షన్లు శనివారం, 09.08.2025 నుండి అమల్లోకి వస్తాయి. ట్రాఫిక్ డైవర్షన్ వివరాలు . అమరావతి రోడ్ . ఎం టి బి. సెంటర్ వైపు వెళ్లే హెవీ వెహికల్స్ . చిల్లీస్ పాయింట్ నుండి ఇన్నర్ రింగ్ రోడ్ మార్గంలో ప్రయాణించాలి. లాడ్జ్ సెంటర్ . ఎం టి బి. సెంటర్ వైపు కార్లు, ఆటోలు, టూ వీలర్లు. అరండల్ పేట . పొట్టి శ్రీరాములు నగర్ . డొంక రోడ్డు . మూడు వంతెనలు (లేదా) బ్రాడీపేట . కంకరగుంట ఫ్లైఓవర్ మార్గంగా ప్రయాణించాలి. తిరుగు ప్రయాణం కూడా ఇదే మార్గంలో చేయాలి. ఎం టి బి. సెంటర్ . లాడ్జ సెంటర్ వైపు వెళ్లే హెవీ వెహికల్స్ (స్కూల్, కాలేజ్ బస్సులు సహా) రమేష్ హాస్పిటల్ నుండి కంకరగుంట ఫ్లైఓవర్ మార్గాన్ని వినియోగించాలి. కోబాల్ట్ పేట, కృష్ణానగర్, చంద్రమౌళినగర్, బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం ప్రాంతాల నుంచి మార్కెట్ వైపు వచ్చే వాహనాలు . పట్టాభిపురం పోలీస్ స్టేషన్ రోడ్ (లేదా) బ్రాడీపేట 18 లైన్ . కంకరగుంట అండర్‌పాస్ . కలెక్టర్ ఆఫీస్ రోడ్ . రమేష్ హాస్పిటల్ మార్గం. పట్టాభిపురం నుండి జి జి హెచ్. వైపు వెళ్లేవారు. కంకరగుంట ఫ్లైఓవర్ ? ఎం టి బి సెంటర్ ? వుమెన్స్ కాలేజ్ పల్లవి థియేటర్ మార్గాన్ని వినియోగించాలి.

**లాడ్జ్ సెంటర్ ? ఎం టి బి సెంటర్ వైపు వెళ్లే హెవీ వెహికల్స్ :**

చిల్లీస్ ? ఇన్నర్ రింగ్ రోడ్ ? ఆటోనగర్ ? బస్టాండ్ (లేదా) కంకరగుంట ఫ్లైఓవర్ మార్గాలను ఉపయోగించుకోవాలి.

ప్రజలకు సూచనలు :ప్రయాణికులు ముందుగానే తమ ప్రయాణ ప్రణాళికను రూపొందించుకోవాలి. ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలి. ప్రజల సౌకర్యార్థం ఈ తాత్కాలిక మార్గాలు రూపొందించబడ్డాయి. వాహనదారులు పై మార్గదర్శకాలను అనుసరించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించగలరు.

## శంకర భారతీపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 7: స్థానిక శంకర భారతీపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు దత్తత తీసుకున్నారు. కలెక్టరేట్ కు సమీపంలో ఉన్న పాఠశాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తానని, చదువులో వెనకబడిన విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తానన్నారు. ఈ సందర్భంగా శంకర భారతీపురం పాఠశాలను గురువారం ఉదయం ఆయన సందర్శించారు. సిలబస్ పూర్తి చేయడం మీద కంటే విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా బోధించడం, ప్రతి విద్యార్థి ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా చేయడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. వారంలో రెండు సార్లు డిప్యూటీ డీఈవో పాఠశాలను సందర్శించి బోధనా పద్ధతులను సమీక్ష చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ పాఠశాలను దత్తత తీసుకోవడంపై ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, డిప్యూటీ డీఈవో సుబానీ పాల్గొన్నారు.

# ఘనంగా 11వ జాతీయ చేనేత దినోత్సవం









**చీరాల, పెన్ పవర్, 07**

11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న బీ వీ %ఇ% బీ ఎన్ ఉన్నత పాఠశాల మైదానంలో చీరాల నియోజక వర్గ శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు నుండి స్వదేశీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన సందర్భంలో చేనేతకు గుర్తింపు లభించిందని అన్నారు. చేనేత గొప్పదనాన్ని కీర్తిస్తూ కవిత వినిపించారు. అతిథులకు నూలు దండలతో సత్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో తయారు చేసే కుప్పడం చేనేత చీరకు జాతీయ గుర్తింపు రావడం సంతోషకరమైన విషయం అన్నారు. చేనేత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య నియోజక వర్గం లోని చేనేతల సంక్షేమం కోసం చాలా సార్లు తన వద్దకు వచ్చారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టారని అన్నారు. నేతన్నలను అక్కున చేర్చుకున్నది తెదేపా ప్రభుత్వమే అన్నారు. నేతన్నల కోసమే వారి కష్టాలను తెలుసుకుని వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నది ముఖ్యమంత్రి కుటుంబమే నన్నారు. గత వైకాపా ప్రభుత్వం లో మోసం చేసి నేతన్నలను ఇబ్బందులు పాలు చేశారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగా ఉచిత విద్యుత్, యాభై సంవత్సరాలకే నేతన్నలకు పించన్ అందిస్తున్నామని, జి ఎస్ టి సబ్సిడీ ఇస్తున్నామన్నారు. నేతన్నలకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. పెద్ద కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ అప్పులను తీరుస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం అన్నారు. చేనేతలు కుటుంబ సభ్యులుగా చూస్తూ వర్క్ షెడ్ లు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. చేనేత సమస్యలు పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటున్నది కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. హామీ ఇచ్చిన సుపర్ సిక్స్ పథకాలతో పాటు ఇవ్వని హామీల ను అమలు చేస్తున్నామని అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ చేనేతల సంక్షేమానికి తెలుగు దేశం పార్టీ మొదటి నుండి అండగా ఉన్నదన్నారు. జనతా వస్త్రాలు, ఆదరణ పనిముట్లు తెదేపా హయంలోనే వచ్చాయన్నారు. నేతన్న భరోసా పథకం ద్వారా నేతలకు 25 వేల రూపాయలను సంవత్సరానికి అందిస్తున్నా మన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడానికి చేనేత వస్త్రాల కొనుగోలు, జి ఎస్ టి రద్దు చేయడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. చేనేత నాయకుడు సిద్ధి వెంకట బుచ్చేశ్వరరావు చేత మాట్లాడించి చేనేత గొప్పదనం గురించి చేనేత కార్మికులు సంక్షేమం గురించి వివరింప చేశారు. బుచ్చేశ్వర రావు మాట్లాడుతూ రైతు బజార్ తరహాలో వారికి మార్కెటింగ్ జరిగేలా సముదాయాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం చేనేతల నుండి కొంతమంది కార్మికులను పిలిచి మాట్లాడించారు. వడగా రాజ మాట్లాడుతూ సాంకేతిక నిపుణుల సహకారంతో డిజిటల్ మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. బాపట్ల ఎంపీ సతీమణి శిరీష మాట్లాడుతూ ఎప్పటి నుండో చీరాల చేనేతల తో పరిచయం కొనసాగు తున్నదన్నారు. చీరాల చీరెలకు ఎప్పుడో దేశ రాజధాని ఢిల్లీలో బహుమతి సాధించిందని అన్నారు. ఎంపి తెల్పిన ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్నో పథకాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. దర్శి ఇంఛార్జి గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ జి ఎస్ టి మినహాయింపును కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్ల విద్యుత్, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా ఇస్తున్నదని అన్నారు. బుడ చైర్మన్ సలగల రాజశేఖర్ మాట్లాడుతూ చేనేతలతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. మారిటం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ చేనేతలను ఆదుకున్నది తెలుగు దేశం ప్రభుత్వమే నన్నారు. చేనేత సహకార సంఘాల ఛైర్మన్ సజ్జ హేమలత మాట్లాడుతూ చేనేత వృత్తి కాదు భారతీయ వారసత్వ సంపద అని మహాత్మా గాంధీ మాటలను ఉటంకించారు. కూటమి ప్రభుత్వం చేనేతల సమస్యలను తీర్చే విధంగా చర్యలు చేపడుతున్నదని అన్నారు. పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబానికి చేనేతలకు అవినాభావ సంబంధం ఉన్నదన్నారు. చేనేతల సంఖ్య అధికంగా ఉండే మంగళగిరి నియోజక వర్గంలో తొంభై వేల మెజారిటీతో చేనేతలు గెలిపించారని అన్నారు. చేనేతకు బ్రాండ్ అంబాసిడర్ లుగా ఉంటూ చేనేత అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. చీరాల నియోజక వర్గం లో చేనేతలు కొండయ్యని శాసన సభ్యులుగా గెలిపించినందుకు చిన బొంబాయి గా పేరు గాంచిన చీరాల చేనేతల రుణం తీర్చు కునేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. మోటుపల్లి సముద్ర తీరంలో పోర్టు నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ 25 వ స్థానంలో ఉన్న బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆధ్వర్యంలో 5 వ స్థానానికి చేరడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతిగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. చేనేత చీరెలను వారి ప్రాంతంలో మార్కెటింగ్ చేయడానికి సహకరిస్తామన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతన్న అన్నం పెడితే నేతన్న నాగరికతను నేర్పాడని, ప్రతి ఒక్క చేనేత కుటుంబానికి కూటమి ప్రభుత్వం 25వేల రూపాయల అందించే చర్యలు చేపట్టిందని అన్నారు. తెదేపా ప్రభుత్వం ఎప్పుడూ చేనేతలు అండగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగి ఉన్న కుప్పడం చీరతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామికి తలపాగా నేసేది చేనేతలే నన్నారు. చేనేతల ఉపాధి కోసం చీరాల ఎమ్మెల్యే కొండయ్య సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో కుప్పడం చీరెకు జాతీయ అవార్డు వచ్చిందన్నారు. దీనితో నిల్వ ఉన్న వస్త్రాలు విక్రయింప బడ్డాయని అన్నారు. టూరిజం అభివృద్ధితో మార్కెటింగ్ సౌకర్యం పెరుగుతుందని అన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ క్రింద హ్యాండ్ లూమ్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని తెలిపారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు, సీ ఏం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, మహిళలు, చేనేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయండి : యార్లగడ్డ



**గన్నవరం : పెన్ పవర్, ఆగస్ట్ 7**

ఈ నెల 15వ తేదీ నుండి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నందున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ వసతి ముందస్తు ఏర్పాట్ల పై గన్నవరం డిపో మేనేజర్, సూపర్వైజర్లతో గురువారం సాయంత్రం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్లు, బస్ స్టాప్ ల్లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బస్టాండ్, బస్ స్టాప్ ల్లో ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా తగినన్ని బెంచ్ లు ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించడంతోపాటు, తగిన విధంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ రూట్లో తిరుగుతున్న బస్సులను ఫిట్నెస్ పరీక్షలు చేయించి, దారిలో బస్సులు ఆగిపోకుండా చూడాలన్నారు. టాయిలెట్లను ఆధునికరించాలని, బస్టాండ్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించేలా సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని, ప్రయాణికులు చేయి ఎత్తిన చోట బస్సులను ఆపి ప్రయాణికులను బస్సులు ఎక్కించుకోవాలని యార్లగడ్డ సూచించారు. గన్నవరం డిపోలో మొత్తం 61 బస్సులు ఉండగా 54 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నామని, ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ శివాజీ ఎమ్మెల్యే వెంకట్రావ్ కి వివరించారు.

## నగరంలో ప్రారంభమైన అక్రమ కట్టడాలు, హోర్డింగ్స్ కూల్చివేతలు. కమిషనర్ పులి శ్రీనివాసులు.





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.07.**

గుంటూరు నగరపాలక సంస్థ నుండి అనుమతి లేకుండా నిర్మాణం చేసిన, ఏర్పాటు చేసిన నిర్మాణాలు, హోర్డింగ్ లను గురువారం నుండి నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం షెడ్యూల్ ప్రకారం కూల్చివేత చేపట్టామని, నిర్దేశిత అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారు స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే జిఎంసి సిబ్బందే పూర్తిగా తొలగిస్తారని గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని అరండల్ పేట, బ్రాడీపేట, పట్టాభిపురం, శీలంవారి వీధి, భారత్ పేట, ఏటి అగ్రహారం, లక్ష్మీపురం, పెద్దపలకలూరు, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్ రోడ్, ఉడా రోడ్ తదితర ప్రాంతాల్లో గురువారం అనధికార నిర్మాణాలు, పార్కింగ్ రూమ్ లు, ర్యాంప్ లు, అదనపు ఫ్లోర్ లు, గదులను కూల్చి వేయడం జరిగిందన్నారు. అలాగే 57 హోర్డింగ్లను, బోర్డ్ లను తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. అనధికార నిర్మాణాలు, హోర్డింగ్స్ తొలగింపు కొనసాగుతుందని, అవసరమైతే అదనపు జేసిబీలు, సిబ్బందిని సమకూర్చుకోవాలని సిటి ప్లానర్ ని ఆదేశించామన్నారు. ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా అనధికార నిర్మాణాలు, హోర్డింగ్స్ లను గుర్తించామని, వాటన్నింటినీ తొలగిస్తామని స్పష్టం చేశారు.

## 880 కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ స్వాధీనం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల 7**

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని సూర్యలంక రోడ్డు స్టేట్ బ్యాంకు ఎదురు రోడ్డు నందు గల గాయత్రి డ్రై ఫ్రూప్ట్స్ దుకాణ గోడౌన్ నందు గురువారం మధ్యాహ్నం మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథరెడ్డి ఆదేశాలను అనుసరించి ప్రజారోగ్య విభాగ అధికారులు మరియు వారి సిబ్బంది సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిల్వలు ఉన్నాయన్న పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల నందు సుమారు 880 కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ఫ్యాన్సీ దుకాణాల యజమానులు,రెస్టారెంట్స్ మరియు హోటల్స్ యజమానులు,కిరాణా దుకాణాలు పలు వ్యాపార సముదాయాల యజమానులు ఈ సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలపై గౌరవ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధం విధించాయని వాటి వల్ల ప్రజా జీవన విధానానికి భారీ ముప్పు వాటిల్లుతుందని టీవీ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా బహిరంగ సభల అవగాహన కార్యక్రమాల ద్వారా రోజువారి దినపత్రికల ద్వారా పురపాలక సంఘం వారి హెచ్చరికల ద్వారా తెలియజేస్తున్నప్పటికీ సదరు పై తెలిపిన వివిధ వ్యాపార రకాల యజమానులందరును ఈ సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలను నిర్వహించడం సమంజసం కాదని కమిషనర్ హెచ్చరించారు. గడచిన కొన్ని రోజులుగా పురపాలక సంఘం వారి ద్వారా చేస్తున్న ఈ తనిఖీల వలన పట్టణ పరిధిలో ప్లాస్టిక్ నిషేధం విషయంలో బాపట్ల పురపాలక సంఘం చాలావరకు విజయం సాధించింది అన్నారు. దీనికి ప్రజలు కూడాను సహకరించాలని ప్లాస్టిక్ కవర్లను స్వచ్ఛందంగా నిషేధించి గుడ్డ సంచులను లేదా జనపనర సంచులను మాత్రమే వినియోగించాలని కమీషనర్ గారు విజ్ఞప్తి చేశారు.గౌరవ ప్రభుత్వ నిబంధనలను మీరి వ్యాపారస్తులు పలుమార్లు అమ్మకాల నిర్వహించడం నేరంగా భావించి మరో మారు అమ్మకాలు నిర్వహించిన యెడల సదరు దుకాణాలను సీజ్ చేసి మునిసిపల్ చట్టాలను అనుసరించి తగు చర్యలు తీసుకొనడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని మరొక్కసారి హెచ్చరించారు. ఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ ,సి.హెచ్.కరుణ , పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాతో నిరుద్యోగ యువత తమ కలల్ని సాకారం చేసుకోవాలి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 07:**

చిలకలూరిపేట : నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగపరుచుకొని, తమ కలలను సాకారం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సహకారంతో .. చిలకలూరిపేట నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీల సహకారంతో 12వ తేదీన మద్దిరాలలోని సాధినేని చౌదరయ్య కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీయువకులు భారీ సంఖ్యలో హాజరై, తమ జీవితాలు చక్కదిద్దుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. గురువారం ఆయన తన నివాసంలో జాబ్ మేళా కరపత్రాల్ని ఆవిష్కరించి అధికారులు.. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ యంత్రాంగానికి, స్థానిక టీడీపీ నాయకులకు పలు కీలక సూచనలు చేశారు. అందరూ సమిష్టిగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని.. దూర ప్రాంతాల నుంచి నిరుద్యోగులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే ప్రముఖ కంపెనీలు.. పరిశ్రమల యాజమాన్యం అరత కలిగిన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వారి జీవితాలను ఉన్నతమార్గంలో నడిపించాలని ప్రత్తిపాటి కోరారు. నియోజకవర్గ యువత చురుగ్గా ఉంటుందన్న ప్రత్తిపాటి.. తమ ప్రాంత వాసుల్ని ఎంపిక చేయడం వల్ల కంపెనీలకు మేలే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటి, పోపూరి రాఘవయ్య, తుపాకుల అప్పారావు, దశరథ రామయ్య, చౌదరి, జిల్లా నైపుణ్యాధికారి ఈ.తమ్మజీరావు, ఆడిషన్ అధికారి రామాంజనేయులు, కోఆర్డినేటర్ సురేష్ తదితరులున్నారు.



## సచివాలయ ఉద్యోగుల ఇంక్రిమెంట్ పెట్టాలంటే 2000 వేలు చెల్లించవలసిందేనా!?

### పేట ట్రెజరీ కార్యాలయంలో ఉద్యోగులకు ఎదురవుతున్న సమస్యలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 07:**

నియోజకవర్గంలోని సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన ఇంక్రిమెంట్ల బిల్లుల విషయంలో ట్రెజరీ కార్యాలయంలో ఇంక్రిమెంట్ బిల్లులు పాస్ చేయడానికి ఒక్కో సచివాలయం నుంచి సుమారు 2000 రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి వల్ల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు.

**ఇంక్రిమెంట్ బిల్లుల కోసం వసూలా!..:** సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం ఇటీవల ఇంక్రిమెంట్లు మంజూరు చేసింది. ఈ ఇంక్రిమెంట్లను కలిపి బిల్లులు ట్రెజరీ కార్యాలయంలో పెట్టడానికి, ప్రతి సచివాలయం నుంచి 2 వేల డిమాండ్ చేస్తున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. చిలకలూరిపేట పట్టణంలో 29, నాదెండ్లలో 16, ఎడ్లపాడులో 12, చిలకలూరిపేట రూరల్‌లో 15 సచివాలయాలు ఉన్నాయి. మొత్తం నియోజకవర్గంలో 72 సచివాలయాలు ఉన్నాయి. ఒకవేళ ఒక్కో సచివాలయం నుంచి 2000 రూపాయలు వసూలు చేస్తే, మొత్తం సుమారు 1,44,000 రూపాయలు అవుతుందని ఉద్యోగులువాపోతున్నారు.

**ప్రతి ఇంక్రిమెంట్‌కు ఇదే పరిస్థితి...:** ప్రతిసారి ఇంక్రిమెంట్ బిల్లుల విషయంలో ఇలాంటి డిమాండ్లుఎదురవుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. ఈ అక్రమ వసూళ్ల వల్ల ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ విషయం పై సంబంధిత అధికారీనీ వివరణ కోరడానికి ప్రయత్నించగా సంబంధిత అధికారి అందుబాటులోకి రాలేదు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాదకద్రవ్యాల నివారణపై సమగ్ర చర్చ

## పల్నాడు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాలేజీ ప్రిన్సిపాళ్లతో అవగాహన సదస్సు








**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 7**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలల ప్రధానోపాధ్యాయులతో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం మానవ జీవితాన్ని నాశనం చేస్తోంది. 15–30 ఏళ్ల మధ్య వయసు యువత గంజాయి, డ్రగ్స్ వంటి వికారపు పదార్థాలకు బానిసలవుతున్నారు. ఇది వారి జీవితాల్ని నాశనం చేసి, నేరాల వైపు మళ్లిస్తోంది అని హెచ్చరించారు. ఈ సందర్భంలో: విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే సందేశంతో ప్లకార్డులను ప్రదర్శించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 370 ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసినట్టు ఎస్పీ తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాల సమాచారం 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలని సూచించారు. శక్తి యాప్ అవగాహన: శక్తి (ఎస్ ఓ ఎస్) యాప్ ఉపయోగాలు, అత్యవసర పరిస్థితుల్లో మహిళలు దీన్ని ఎలా ఉపయోగించాలో విద్యార్థులకు, బాలికలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు స్కూళ్లలో, కాలేజీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులపై ఫిర్యాదులకు ఇది సమర్థ వేదికగా ఉంటుందని వివరించారు. అంతేగకుండా ఆగస్టు నెల మొత్తం రోడ్డు భద్రతపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ జరుగుతుందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేని ప్రయాణం, మైనర్ల చేత వాహనాల నడపడం వంటివి ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు, వీటిపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జె.వి. సంతోష్, నరసరావుపేట సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ డీఎస్పీ ఎం . వెంకటరమణ, మహిళా ఎస్సైలు, శక్తి టీం సభ్యులు, డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్ డి. సునీత, (డి ఐ ఈ ఓ) ఎం. నీలావతి దేవి మరియు పల్నాడు జిల్లా కాలేజీ ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా రికార్డ్ స్థాయిలో ప్రజలకు ఆర్థిక సాయం – విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్

### ఏడాదిలో ప్రజలకు రూ.400 కోట్ల పంపిణీ



**పెన్ పవర్, ఆగస్టు 7,అద్దంకి**

దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సాయం చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కేవలం ఏడాదిలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 400 కోట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. నియోజకవర్గంలోని పలువురు కార్యకర్తలను మంత్రి పరామర్శించారు. అనంతరం మండలంలోని పుట్టవారిపాలెం అతిథి గృహంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్‌ఓసీలను పంపిణీ 16 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. 34 లక్షలకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి చింత రామారావు, చేవూరి వాసు రెడ్డి, ధూపాటి ఏసోబు, ఆలూరి శ్రీనివాసరావు, సన్నె బోయిన గురు బ్రహ్మం, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 7**

నరసరావుపేట పట్టణంలోని 31వ వార్డులో బుధవారం రాత్రి నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు ఎమ్మెల్యేతో సంతోషంగా ముచ్చటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం ఉచిత బస్సు పథకం స్వాతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంతమాగులూరు మండలం ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ (ప్రెస్ క్లబ్ )నూతన కార్యవర్గం ఎంపిక

– అధ్యక్షుడిగా అంగలకుదిటి కోటేశ్వరరావు





**పెన్ పవర్, ఆగస్టు 7, సంతమాగులూరు :**

సంతమాగులూరు మండలం జర్నలిస్టుల నూతన సంఘం కొలువుదీరింది. గురువారం సీనియర్ పాత్రికేయుడు గుర్రాల రామ్మోహన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ మారుతీ సుబ్బారావు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకమైందన్నారు. నీతి నిజాయితీ, నిబద్ధతతో వృత్తిలో నైపుణ్యాలను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. నిత్య విద్యార్థిగా ఉంటూ ప్రజా ప్రయోజనాల కోసమే పని చేయాలని కోరారు. న్యాయపరమైన పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సంఘం సమష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా గుర్రాల రామ్మోహన్(అక్షర ప్రకాశం), గౌరవ సలహాదారునిగా మారుతీ సుబ్బారావు, అధ్యక్షుడిగా అంగలకుదిటి కోటేశ్వరరావు(పెన్ పవర్), ప్రధానకార్యదర్శి షేక్.నాగూర్ వలి(ఆంధ్రప్రభ), ట్రెజరర్ సన్నెగంటి ఆంజనేయులు (విశాలాంధ్ర), ఉపాధ్యక్షుడు పి.అశోక్ (జ్యోతి), సభ్యులుగా వినోద్(ఆంధ్రపత్రిక), షేక్.ఖాదర్ మస్తాన్ (కాకతీయ), సురేష్(సూర్య), కృష్ణ(ట్రైమ్ టుడే), గుండుమల్లి అనిల్ కుమార్(జేపీ ఎలక్ట్రానిక్) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ నూతన కార్యవర్గంతో పాటు అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నేటి నుంచి నూతన సంఘం కార్యకలాపాలను నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. విలేకరుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సభ్యులందరికీ ఉచిత హెల్త్ పాలసీ తీసుకు రావడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. త్వరలో సభ్యులందరికీ సభ్యత్వ గుర్తింపు కార్డులు, లోగో ఆవిష్కరణ వంటి కార్యక్రమాలను మంత్రి రవికుమార్ చేతులు మీదుగా అందజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ (అమ్మ ప్రెస్ క్లబ్) కు సామాజిక మాధ్యమాల ద్వారా అభినందనలు వెల్లువెత్తాయి. మండలంలోని పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతను ఛిరస్థాయిగా నిలుపుదాం

– డా. చదలవాడ అరవింద బాబు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 7**

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చేనేత అంటే కేవలం వస్త్రం కాదు.. అది మన సంస్కృతి, జీవన విధానం అని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని ఛిరస్థాయిగా నిలబెట్టాలనే సంకల్పంతో వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా చేనేత వర్గాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం వంటి కీలక సేవలను అందించేందుకు ప్రభుత్వం ముందడుగు వేస్తోందని చెప్పారు. చేనేత రంగాన్ని ఆధునికీకరించేందుకు నారా లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, చేనేత సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ –(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 7**

ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణం లోని మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్ పై నూతనంగా ఏర్పాటు చేసిన రాయలసీమ రుచులు హోటల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. హోటల్ యాజమాన్యం ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. భోజన ప్రియులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించి ఆందరి ఆధరాభిమానాలు చూరగొనాలని హోటల్ యాజమాన్యాన్ని కోరారు. కావలి పట్టణం కో–ఆపరేటివ్ కాలనీకి చెందిన గొట్టిపాటి నరసింహ ప్రసాద్ నాయుడు సోదరుడు ఉమా మహేశ్వర నాయుడు వివాహ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణానికి చెందిన పేపాల రోశయ్య కుమార్తె నిహారిక నిశ్చితార్థ కార్యక్రమం హోటల్ ఎస్ఆర్ పార్క్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం శాంతి నగర్ కు చెందిన పత్తిపాటి సుబ్రహ్మణ్యం– రమాదేవి దంపతుల కుమారుడు సతీష్ కుమార్ వివాహ గంధపు నలుగు కార్యక్రమం జమ్మలపాలెంలోని ఎస్ విఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**బోగోలు : పెన్ పవర్ –ఆగస్టు 7**

బోగోలు మండలం ఎం,పీ,డీ,వో కార్యాలయం లో గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని మండల తాసిల్దార్ ఎస్ ,శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం,పీ,డీ,వో పి సుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖ అధికారిని జయమ్మ, కోరుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి డాక్టర్ ఎస్ ,రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం ఆగస్టు 12వ తారీఖున నిర్వహిస్తున్నారు అని, బోగోలు మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు, గురుకుల పాఠశాలలో జూనియర్ కళాశాలలో, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న; మొత్తం 10,880 మంది విద్యార్థులకు ఆల్బెండల్ జోన్ టాబ్లెట్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నజీమునిసా, పి, హెచ్ ,ఎన్ ,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

